గోదావరిలో స్నానాలు చేస్తున్న భక్తులు

కాళేశ్వరంలో శ్రావణ సందడి

కాళేశ్వరం, ఆగస్టు 26 : శ్రావణ సోమవారం సందర్భంగా కాళేశ్వర ముక్తీశ్వరాలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా గోదావరి తీరంలో స్నానాలు చేసి నదీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి చేరుకొని కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. పార్వతీ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. అలాగే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు జడ్జి మంద వెంకటేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు చేశారు. ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఇక్కడ ఈవో మారుతి, పర్యవేక్షకుడు శ్రీనివాస్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు, ఆగస్టు 26 : మండలంలోని పాయబట్లలో సోమవారం హెల్త్‌సూపర్ వైజర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా జ్వర సర్వే చేశారు. గ్రామస్తులకు వైద్య సిబ్బంది మాలేరియా పరీక్షలు చేశారు. గ్రామంలో ఇండ్ల మధ్యలో వీధుల్లో మురుగు నీరు నీల్వ ఉన్న చోట యాంటిలార్వా మందు పిచికారీ చేయించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం ఛాయాదేవి, సత్యనాగవేణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అన్నపూజ

శివలింగానికి అన్న పూజ చేసిన భక్తులు

కాటారం, ఆగస్టు 26 : మండలంలోని రేగులగూడెం భక్తాంజనేయస్వామి ఆలయంలో సోమవారం శివలింగానికి అన్నపూజ వైభవంగా నిర్వహించారు. శ్రావణ నాలుగో సోమవారాన్ని పురస్కరించుకొని లోక కల్యాణార్థం అన్నపూజ నిర్వహించినట్లు వేదపండితులు వేదాంతం గణేశ్, రాంమూర్తి, లక్ష్మీకాంత్, ప్రవీణ్ తెలిపారు. మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కాటారం, ఆగస్టు 26 : మండలంలోని మేడిపల్లి శివారు అటవీ ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మల్హార్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన నరసింహస్వామి మేడిపల్లి శివారు ప్రాంతంలో కాటారం–భూపాలపల్లి రహదారిలో ద్విచక్ర వాహనంపై నుంచి రోడ్డుపై పడి ఉన్నాడు. తలకు తీవ్రగాయాలై రక్తస్రావంతో ఉండగా వాహనదారులు గమనించి పోలీసులు, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

గుడుంబా పట్టివేత

గుడుంబాను చూపిస్తున్న ఎస్సై

వెంకటాపురం (నూగూరు), ఆగస్టు 26 : ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, 110 లీటర్ల గుడుంబా, బైక్ సీజ్ చేసినట్లు ఎస్సై తిరుపతిరావు సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూగూరు గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఛత్తీష్‌గఢ్ నుంచి మండలకేంద్రానికి బైక్‌పై ఇద్దరు వ్యక్తులు వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా, వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు ఉప్పేడుకు చెందిన రవి, వినోద్‌కుమార్‌గా గుర్తించామన్నారు. వారిపై కేసు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-320314

WANTED HOSPITAL STAFF
★ Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE
★ వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349

★ HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

పరిశీలించిన మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ శబరీష్

గోవిందరావుపేట/ వెంకటాపూర్/ ములుగు రూరల్/ గణపురం, ఆగస్టు 26 : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కోటగుళ్లు, లక్నవరం, రామప్ప, ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం మంత్రి సీతక్క, కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరీష్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు ఇతర అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. రెండు రోజులుగా ములుగు కలెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు తగు సూచనలు చేస్తూ పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. మంత్రి, కలెక్టర్, డీఎఫ్‌వో, ఇతర శాఖల అధికారులతో కలిసి లక్నవరంను సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. రామప్ప దేవాలయం, సరస్సు, హరిత హోటల్, బోటింగ్ తదితర ప్రదేశాల సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో రోడ్డు వెంట, ఆలయంలో, సరస్సు వద్ద బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు. ములుగు ప్రభుత్వ అతిథి గృహంలో గార్డెనింగ్ పనులను డీఆర్‌డీవో సంపత్‌రావు, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, ఎఫ్ఆర్వో శంకర్ పర్యవేక్షిస్తున్నారు. భద్రతా చర్యలను ఎస్పీ శబరీష్ పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేసి మాట్లాడారు. 800 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జిల్లా కేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా, గార్డెనింగ్‌లో 11,700 మొక్కలు ఈజీఎస్ పనుల కింద

గోవిందరావుపేట : లక్నవరంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క

ములుగు రూరల్ : ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

నాటిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.కోటితో నిర్మించిన అతిథి గృహంలో ప్రస్తుతం చేపడుతున్న గార్డెనింగ్ పనులు కొత్త శోభను తేనున్నాయి. కోటగుళ్లలో డీఎస్పీ సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డీ మల్లేశ్ స్థానిక ఎస్సై రేఖ అశోక్ ఏర్పాట్లను పరిశీలించారు. బందోబస్తుకు ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు పది మంది ఎస్సైలతో పాటు 150 మంది సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులను వినియోగించనున్నట్లు డీఎస్పీ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వీవీఐపీలకు ప్రొటోకాల్ ప్రకారం వైద్య సేవలకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య తెలిపారు. సోమవారం ములుగు దవాఖానతో పాటు వెంకటాపూర్, గోవిందరావుపేట పీహెచ్‌సీల్లో చేపట్టాల్సిన వైద్య సేవలపై వైద్యాధికారులతో చర్చించి కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేశారు. దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్, పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీకాంత్, చంద్రకాంత్, బాషాతో మాట్లాడి కాన్వాయితో పాటు గవర్నర్ పర్యటిస్తున్న ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో అవసరమైన మందులు, ఇతర ఎక్విప్‌మెంట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. వారివెంట డీఎఫ్‌వో రాహుల్ కిషన్, ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతే, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ రవీందర్, ఇరిగేషన్, టూరిజం, పురావస్తు, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు

గవర్నర్ రాక పుణ్యమా అంటూ....

లక్నవరం సరస్సు సందర్శనకు గవర్నర్ వస్తుండటంతో రహదారి మెరుగులు దిద్దుకుంది. రహదారి గుంతలు పడి పర్యాటకులతో పాటు బుస్సాపురం గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు. కానీ, నేడు గవర్నర్ వస్తుండడంతో అధికారులు ఆగమేఘాల మీద చల్వాయి క్రాస్ నుంచి లక్నవరం వరకు రోడ్డుకు ఇరువైపులా చదువును చేయించి మొక్కలను నాటారు. అంతే కాకుండా రహదారిపై ఉన్న గుంతలను పూడ్చడంతో బుస్సాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న బాబా

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

గణపురం, ఆగస్టు 26 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలందరూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఐకేపీ సెర్ప్ సీసీ బాబా అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆశాజ్యోతి క్లస్టర్ మహిళలకు మహిళా శక్తిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, ప్రొట్టీ మదర్ యూనిట్, క్యాంటిన్, మిల్క్ పార్లర్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఎంటర్‌ప్రైసెస్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మీ సేవ, ప్లాస్టిక్ రీ సైక్లింగ్ యూనిట్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు శిక్షణ ఆర్థిక వనరులు సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు సరిత, సంధ్యారాణి, సుమలత, స్రవంతి, శ్రీలత, రమ, స్వర్ణలత, షకీలా, పద్మ, అరుణ, కవిత, విజేందర్, రంగనాదస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

టేకుమట్ల, ఆగస్టు 26 : మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామానికి చెందిన పిప్పాల సరోజన ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి ముదిరాజ్‌లు అండగా నిలిచారు. దివ్యాంగురాలైన మృతురాలి కుమార్తె దయనీయ పరిస్థితి చూసిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు జక్కుల కుమార్ రూ.3 వేలు తక్షణ సాయం అందజేశారు. అలాగే సొసైటీ తరుపున బియ్యం, దుస్తులు అందజేసి భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో సంఘం తరపున సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ జిల్లా డైరెక్టర్ సాద మహేందర్, మండల చైర్మన్ అనవేన మొగిలి, చిలువేరు శంకర్, బోండ్ల నర్సయ్య, బోండ్ల సదయ్య, తుమ్మల నాగరాజు, వేమ వీరయ్య పాల్గొన్నారు.

దుస్తులు, నగదు అందజేస్తున్న ముదిరాజ్‌లు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సంతకాలు చేస్తున్న సింగరేణి కార్మికులు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 26 : యాజమాన్యం గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలపై చర్చించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కంప్యూటర్ రాజయ్య అన్నారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి సింగరేణి ఏరియా స్టోర్ వర్క్ షాప్, కేటీకే–6 ఇంక్లైన్ గనిపై సెకండ్ షిఫ్ట్‌లో డిమాండ్ల పత్రంపై కార్మికులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ చేస్తున్నట్లు చెప్పారు. గెలిచిన సంఘానికి యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల సమస్యలపై యాజమాన్యంతో చర్చించడానికి వేదిక లేక పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇచ్చి కార్మిక సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని యూనియన్లను ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కత్తెరసాల తిరుపతి, మీనుగు రవి, లక్ష్మణ్, ఆరు రవీందర్, గడ్డం అంజయ్య, కిషన్, భూమయ్య, శ్రీను పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మహదేవపూర్, ఆగస్టు 26 : సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పవన్‌కుమార్ సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఆయన సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల మాయ మాటలను నమ్మి బ్యాంక్, ఆధార్, ఓటీపీ వివరాలు చెప్పొద్దన్నారు. లక్కీడ్రా, బంపర్ ఆఫర్ పేరిట వచ్చే సందేశాలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు కిరణ్, కిషన్, హోంగార్డులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో గవర్నర్ పాలన కొనసాగించాలి

మాట్లాడుతున్న సాయి

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 26 : ఏజెన్సీలో గవర్నర్‌పాలన కొనసాగించాలని జీఎస్సీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. సోమవారం కుమ్మరిగూడెంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, సాయి పాల్గొని మాట్లాడారు. 5, 6 షెడ్యూల్ ప్రాంతాన్ని గవర్నర్ పాలన కొనసాగించాలని, షెడ్యూల్ భూ బాగం అంతటిని పరిపాలించే అధికారం ఒక గవర్నర్‌కు మాత్రమే ఉంటుందన్నారు. ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ఈ భూములపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు అర్జున్, రమేశ్, కాశినాథ్, బాబురావు పాల్గొన్నారు.

మహనీయుల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

మంగపేట, ఆగస్టు 26 : ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలె, బీఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల పేర ఇచ్చే అవార్డులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని బహుజన సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షుడు తాటికంటి ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర కేటగిరీలకు చెందిన ఉద్యమకారులు, సంఘసేవకులు, కవులు, రచయితలు, గాయకులతో పాటు పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాలకు చెందిన వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 9951771712ను సంప్రదించాలని సూచించారు.

భారీగా మొక్కలు నాటిన సిబ్బంది

రోడ్డుకు ఇరువైపులా నాటుతున్న మొక్కలు

గణపురం, ఆగస్టు 26: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక సందర్భంగా మండల కేంద్రంలో రెండు రోజులుగా ఏపీవో రాజు ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటుతున్నారు. కొత్తపల్లి నుంచి కోటగుళ్ల వరకు రోడ్డుకు ఇరువైపులా 1,500 మొక్కలు, కోటగుళ్లలో రెండు వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. డీఆర్డీవో నరేశ్, అడిషినల్ డీఆర్‌డీవో వసుమతి, ఎంపీడీవో భాస్కర్ ఆదేశాల మేరకు మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు.టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్ కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీదేవి, శంకర్ పర్యవేక్షిస్తున్నారన్నారు.

కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడిగా భరత్‌రెడ్డి


నియామక పత్రం అందుకుంటున్న భరత్‌రెడ్డి, మణిదీప్‌రావు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 26 : కేటీఆర్ సేన జయశంకర్ భూ పాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా వీసం భరత్‌రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా పిన్నింటి మణిదీప్ రావును ఎన్నుకున్నారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ వీరికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తమపై నమ్మకంతో జిల్లా, నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు వారు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ రహదారిపై గుంతల పూడ్చివేత

గుంతలను పూడ్చిన దృశ్యం

గోవిందరావుపేట, ఆగస్టు 26 : మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా జాతీయ రహదారిపై గుంతలను సోమవారం ఎన్‌హెచ్ అధికారులు పూడ్చారు. జాతీయ 'రహదారిపై గుంతలు' అనే కథనం సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు.జాతీయ రహదారిపై ఉన్న ప్యాచ్‌లను తవ్వి బీటీ పోశారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తప్పినట్లయింది.

జాతీయ రహదారిపై ఇసుక లారీ బోల్తా

బోల్తా పడి ఉన్న ఇసుక లారీ

గోవిందరావుపేట, ఆగస్టు26 : జాతీయ రహదారిపై ఇసుక లారీ బోల్తా పడిన ఘటన మండలంలోని పస్రా గ్రామ సమీపంలోని గుండ్లవాగు వద్ద సోమవారం జరిగింది. లారీ డ్రైవర్ రావుల శివ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇసుక టిప్పర్ లారీలో వెంకటాపురం (నూగూరు) మండలం సూరవీడు వద్ద ఇసుకను లోడ్ చేసుకొని హైదరాబాద్‌కు రవాణా చేస్తుండగా, మార్గ మధ్యంలో గుండ్ల వాగు సమీపంలో లారీ వెనుక భాగంలోని మూడు టైర్లు ఒక్కసారిగా పగిలిపోయాయి. దీంతో టిప్పర్ అదుపు తప్పి కిందపడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

సెక్రటరీల నియామకం


కూచన నరేశ్ సందేన రాజేందర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 26 : భూపాలపల్లి పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో కేటీకే–5, 8 ఇంక్లైన్ గనుల పిట్ సెక్రటరీలుగా కూచన నరేశ్, సందేన రాజేందర్‌ను సోమవారం ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సమ్మయ్య, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నల్లవెల్లి సదానందం, సహాయ కార్యదర్శి రత్నం అవినాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డీ మధు, బీ కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మయ్య మాట్లాడుతూ నరేశ్, రాజేందర్ టీబీజీకేఎస్‌లో చురుగ్గా పని చేస్తున్నందున పిట్ సెక్రటరీలుగా నియమించామన్నారు.

బాధిత కుటుంబానికి దాతల సాయం

మంగపేట, ఆగస్టు 26 : మండలంలోని కొత్తమల్లూరుకు చెందిన రెబ్బల రాములు ఇల్లు విద్యుదాఘాతంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న పలువురు దాతలు వేర్వేరుగా తమవంతు సహాయాలు సోమవారం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్ రూ. 3 వేలు, భూక్యా జంపన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావరాలు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బృందం దుస్తులు, వాడబలిజ సంఘం తరుపున 50 కిలోల బియ్యం, రూ. 2 వేలు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు తాటి కృష్ణ, లక్ష్మణ్‌రావు, సాంబులు, నరేశ్, పూర్ణ పు, రమేశ్, సర్వేశ్, నర్సింహారావు, ప్రశాంత్, సతీశ్ నాయకులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం : పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

కాటారం : శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న యాదవసంఘం నేతలు

మహాముత్తారం : మీనాజీపేట ప్రభుత్వ పాఠశాలలో..

మహదేవపూర్ : వేషధారణల్లో విద్యార్థులు

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా వేడుకలు
- పలు ఆలయాల్లో పూజలు
- గ్రామాల్లో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

మంగపేట : వేడుకల్లో చిన్నారులు, మహిళలు

వెంకటాపూర్ : సీతారామాంజనేయ ఆలయంలో..

శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. పలు పాఠశాలలు, యాదవ సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కృష్ణుడి ఉత్సవ విగ్రహానికి వేదపండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పురవీధుల గుండా భక్తుల కోలాటాలు, నృత్యాల మధ్య ఊరేగించగా మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని గొల్లవాడలో సోమవారం రాత్రి నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు మంత్రి సీతక్క హాజరయ్యారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

టేకుమట్ల : ఉట్టికొడుతున్న చిన్నారులు

గణపురం : వేడుకల్లో పాల్గొన్న యువకులు, గ్రామస్తులు